AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
sp.tg@sssoindia.org
spofficesssots@gmail.com

**Cir.No.30/2023/SP/TS** **Date : 29-09-2023**

# స్వచ్ఛత ద్వారా దివ్యత్వమునకు

## ( తేది : 02-10-2023 నుండి 20-10-2023 వరకు )

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,
ఆత్మీయ సాయిరాం!

మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం "స్వచ్ఛత నుండి దివ్యత్వము" వరకు అనే జాతీయ సేవా కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించుకుంటున్నాం. ఈ సంవత్సరం కూడా తేది : 02-10-2023 నుండి 20-10-2023 వరకు ఈ కార్యక్రమమును మరింత ఉత్సాహంగా, సమర్థవంతముగా నిర్వహించాలని కోరుతున్నాను.

"ఐక్యత – స్వచ్ఛత – దివ్యత్వము" (UNITY-PURITY-DIVINITY) అను విలువలను భగవాన్ బాబావారి ఆదేశాల మేరకు సంస్థ కార్యక్రమాలలో అమలు పరుస్తూనే ఉన్నాము.

బయట పరిసరాల స్వచ్ఛతతో పాటు అంతర్గత శుభ్రత, స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాలు చేయవలసి వుంటుంది. స్వామివారు బాహ్య శుభ్రతతో పాటు మానసిక పవిత్రతకు, హృదయ పరిశుద్ధతకు ఎంతో విలువ ఇస్తారని మనందరికీ తెలుసు.

**తేది : 02-10-2023 నుండి 20-10-2023 వరకు కార్యక్రమ నిర్వహణ సూచనలు:**

1. *మన ఇల్లు, మన సమితి, భజన మండలి మరియు పరిసరాలు శుభ్రముగా ఉంచుట.*
2. *ప్రభుత్వ పాఠశాలలలో, మురికి వాడలలో పరిశుభ్రత గురించి అవగాహన కలిగించుట.*
3. *బాలవికాస్ పిల్లలకు స్వచ్ఛతపై / పరిశుభ్రతపై అవగాహన కలిగించుట.*

4. *మన పలుకులు మృదువుగా, మధురంగా ఉండునట్లు జాగ్రత్తపడుట. మన ఆలోచనలలో సానుకూల దృక్పథము ( POSTIVE THINKING) ద్వారా చక్కటి దివ్య ప్రకంపనలు ( DIVINE VIBRATIONS) వ్యాప్తి గావించుట.*

5. *స్థానిక పరిస్థితులను బట్టి దగ్గరలోని ఆసుపత్రులు / ప్రార్థనా స్థలములు / అనాధ ఆశ్రమములు మొదలగువాటిని శుభ్రపరచుట.*

**సేవా కార్యక్రమాల అనంతరము ఈ క్రింది వివరములను శ్రీ A.వాసుదేవ రావు గారికి (90323 38384) పంపండి.**

1) సేవ చేసిన ప్రదేశం.
2) ముందు మరియు తర్వాత తీసిన ఫోటోలు
3) సేవా సమయం.
4) పాల్గొన్న సభ్యుల వివరములు : పు / స్త్రీ

**బాహ్య పరిశుభ్రతతో పాటు మానసిక పవిత్రత ముఖ్యము కావున, స్వామివారి దివ్య సందేశాలను నిత్యం ఆచరణలో పెట్టి ఆనందముగా జీవిద్దాం!**

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్